# 8th India-Latvia Foreign Office Consultations

November 29, 2022

# భారత్-లాత్వియా 8వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

నవంబర్ 29, 2022

1. భారత్ మరియు లాత్వియా, 2022 నవంబర్ 29న న్యూఢిల్లీలో విదేశాంగ కార్యాలయ సంప్రదింపులను నిర్వహించాయి. భారతీయ పక్షానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని సెక్రటరీ (పశ్చిమ) శ్రీ సంజయ్ వర్మ నేతృత్వం వహించారు. లాత్వియన్ పక్షానికి లాత్వియా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని స్టేట్ సెక్రటరీ శ్రీ అండ్రిస్ ప్లెస్ సారథ్యం వహించారు.

2. భారత్ మరియు లాత్వియా చారిత్రక మరియు సాంస్కృతిక సంబంధాలతో కూడిన హృదయపూర్వక మరియు సుహృద్భావ సంబంధాలను పంచుకుంటున్నాయి, అలాగే తమ దౌత్య సంబంధాలకు ఇటీవలే 30 ఏళ్లు పూర్తి చేసుకున్నాయి. ఈ సంప్రదింపుల్లో ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించారు అలాగే పరస్పర ఆసక్తి గల ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

3. రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, దౌత్యపరమైన, మరియు సాంస్కృతిక సంబంధాలతో సహా, మొత్తం ద్వైపాక్షిక సంబంధాలన్నింటినీ ఇరు పక్షాలు చర్చించాయి. ఇండో-పసిఫిక్‌లో పరిణామాలు, భారత్ యొక్క పొరుగు దేశాలు, యూరోపియన్ యూనియన్ (ఈయూ), ఉక్రెయిన్ వివాదం, ఐక్యరాజ్యసమితి (యూఎన్), యూఎన్ భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ)లో సంస్కరణలతో పాటు బహుళపక్ష వేదికల్లో సహకారంతో సహా, ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలపై ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను ఇచ్చిపుచ్చుకున్నాయి.

4. తదుపరి విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులను పరస్పరం అనుకూలమైన తేదీలో రిగాలో నిర్వహించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 29, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.